మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6/-, ఎలెక్ట్రికల్ భాగము రు. 6/-, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5/-, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5/-, మెకానిక్స్ గైడ్ రు 5/-, అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ, ఎం.ఇ., చింతగుంటపాలెం, బందరుపోస్టు,(కృష్ణాజిల్లా)

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మీమవరం మునిసిపాలిటీ

పూర్తి అర్హతలు గల అభ్యర్థుల దగ్గరనుండి ఈ నెలవు పోస్టులకు 7-11-1955వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకొనబడును. వయస్సు, పూర్వపు అనుభవం, యోగ్యతలు తెలుప వలెను.

(1) ఉరుదు పుపాధ్యాయిని సెకండరీ గ్రేడ్ 45-2-35 (స్త్రీలు).

(2) పైపిన్సు క్లార్కు 45-2-35

కమీషనర్.

మోటారు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో మా తరపున పనిచేయడానికి ఏజంట్లు, స్పెషల్ ఏజంట్లు, జూనియర్ ఇన్‌స్పెక్టర్లు కావలెను. అనుభవమున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును. ఇన్‌స్పెక్టర్లకు మంచి పురోభివృద్ధికి అవకాశాలు కలవు వివరాలతో వ్రాయండి.

ప్రాంచి మేనేజరు,

అక్కి ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్. 4/105, ఆర్మేనియన్ ఏరి, జి.టి. మద్రాసు-1.

ప్రకటన

"అయిలు ఇంజనులు, ఎలెక్ట్రిక్ మోటారులు, ఫ్యాను సెట్టులు, రెఫ్రిజిరేటరులు-నిర్దేశముగా ఇవ్వగలము.

రేడియోలు గ్యారంటీగా బాగు చేయబడును.

RADIO & ELECTRICALS,
Vizianagram.
Phone: 111. Grams: "RADELECT"

ది సివిల్ ఇంజనీయరింగ్ కాలేజి, మచిలీపట్నం (ఆంధ్ర)

గవర్నమెంటుచే వి. ఇ. డిగ్రీకు సమానముగా రికగ్నయిసు కావలిన ఎ. ఎం. ఐ. ఇ. పరీక్షకు మూడు సంవత్సరాల కోర్సు సెప్టెంబరు పరీక్షలలో ప్యాస్ అయిన వారికొరకు ప్రత్యేకముగా యేర్పాటు చేయబడుచున్నది. ఒక యూనివర్సిటీ ఎం. ఓ. ద్వారా ప్రిన్సిపాల్‌కు పంపి ప్రాస్పెక్టసు తెప్పించుకొనగలరు.

ఎన్. టి. జ్ఞానప్రకాశం,
ఎం. ఇ. ఎ. ఎం. ఐ. ఇ.,
రిజిస్ట్రార్ సూపరింటెండింగ్ ఇంజనీయరు

అమ్మకము

మంచి కండిషనులో 12 to 14 H P గల డ్రైవు ఇంజనున్నూ, ఎపరు చెరుకుగానుగ, చెరుకు పేనములు, వాటికి సంబంధించిన సామానులు అమ్మబడును. కె. వి. నారాయణ, అంకంపాలెం పి. ఓ. (వయా) ఆత్రేయపురం, కొత్తపేట తాలూకా, తూ. గో. జిల్లా.

కోర్టు నోటీసు

కడప డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఇ. పి. నెం. 388/55 ఎస్. పి. నెం 879/54

వెన్నపేముల సుబ్బరాయుడు – పిటిషనరు.

రెస్పాండెంట్లు: 1. శోటంశెట్టి పెద్ద వెంకటసుబ్బయ్య, 2. శోటంశెట్టి చిన్న వెంకటసుబ్బయ్య.

2 వ రెస్పాండెంటును

పిటిషనరు రెస్పాండెంట్లు స్వాధీనంలోవుండే శోటంశెట్టి బాలమ్మతాలూకు స్థిరాస్తిని పై డిక్రీ బాకీ క్రింద యూలంకు కోరివున్నాడు. వాయిదా 8–11–55 తేదీకి యున్నది. అక్షేపణ వున్న యెడుపుకోవచ్చును.

కె. సీతారామయ్య, పిటిషనరు అడ్వకేటు.

అప్పీలు నోటీసు (ఆర్డరు 41 రూలు 14, సి. పి. సి.)

జిల్లా జడ్జి కోర్టు, విజయవాడ (దక్కన్)

అప్పీలు నెం. 38/4 సం. 1955

అప్పిలెంటు: గంగినేని పైరయ్య, తండ్రి బుచ్చయ్య, కమ్మ, వయస్సు 65 సంవత్సరములు, వ్యవసాయము, కోటగిరి, ఇలాకా బోరను తాలూకా. ఎదిరి

రెస్పాండెంట్లు: 1. కిదారు కృష్ణమూర్తి— 2. కానర్నామి అంకినీడు, తండ్రి కోటయ్య, కమ్మకాపు, వ్యవసాయము, క్రావ, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా; 3. గోగినేని శీతాగానయ్య, తండ్రి ఏరయ్య, కమ్మకాపు, వ్యవసాయము, క్రావ, తెనాలి తాలూకా; 4 వయస్సు కృష్ణయ్య, తండ్రి.. పెద్ద వీరయ్య, కమ్మదొర, వయస్సు 44 సం., పొన్నూరు, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.

పై అప్పీలులోని 2, 3, 4 రెస్పాండెంట్లకు తెలియచేయున దేమనగా, బోదను మున సబు కోర్టులో దాఖలు చేయబడిన ఓ. ఎస్. 57/1 నెం 1959 దావాలోని తీర్పు మీద పై అప్పీలు దాఖలు చేయబడి ఈ కోర్టులో 4 వ వనంబరు 1955 తేదీకి వారికి నోటీసు నిమిత్తం వాయిదా వేయబడినది. లోగడ నోటీసులు వారి చిరునామాలకు పంపబడి ముద్రిత కార్డు అందుచేత ఈ ప్రకారము పత్రిక ద్వారా నోటీసు జారీ చేయవలసినది. 2, 3, 4 రెస్పాండెంట్లు ఈ నోటీసును చూచుకొని పై నుదహరించిన తారీకున కోర్టులో హాజరై వారికి గల ఆక్షేపణలను తెలియపర్చునిచో వారి పక్షాన మంద అప్పీలు విచారణ చేయబడును.

దీని 24 వ అక్టోబరు 1955 తేదీన నేను ఇచ్చాను కోర్టు ముద్రయున్నూ వేయబడినది.

(సి. రా. సోమయాజులు)
సూపరింటెండెంటు.

చిన్నకథ

రమణయ్య★

రచన

శ్రీ తంత్రపాటి వెంకట్రావు

"రమణయ్య ఎందుకూ పనికిరాడు." అని రమణయ్య స్వంత అభిప్రాయం.

"పాతికేళ్ళ రమణయ్య యింకా పుర్రె మొగం. పెరినాగమ్మ" అని మొన్ననే షష్టిపూర్తిచేసుకున్న వారి అమ్మమ్మ దీవన.

"రమణయ్య నట్టి పిరికిపంద" అని వాళ్ళ గూర్చి వారిని యెరుగున్న స్నేహితులు వెటకారాచ్చే సానుభూతి.

"రమణయ్య వట్టి అమ్మమ్మ చాటుమనిషి." అని రమణయ్య పెళ్ళాం గిరిజ కావురాని కొచ్చిన మూడో రోజునే ఇయట పెట్టిన విషయం.

ఇన్ని లక్షణాలు కలిగిన వ్యక్తిని చూస్తే కాని, ఆశ్చర్యం కూడా వేస్తాయి, ఇది సంభవమా అని తెల్లబోరాం కూడా. కాని అతడ్ని మొదటి నుండి యెరిగివున్నట్లయితే రమణయ్య అలా తయారుకావడంలో గల ఆశ్చర్యం యేమీ కనిపించదు.

వాళ్ళ నాన్నకి వొక్కడే మొగపిల్లాడు. అదైనా వాళ్ళమ్మ కావురాని కొచ్చిన పదేళ్లకి అపురూపంగా వున్నాడు నరకంలో పడబోయే తరిదండ్రులను పుద్ధరించడానికంటూ బయలు దేరి యిలా కానికి వచ్చాడు.

రమణయ్యపుట్టిన నక్షత్రం కూడా వాళ్ళమ్మమ్మదే ఆవరణలో అయిదేళ్ళ నుండి అల్లుడు ఇంట్లోవుంటున్న రమణమ్మగారికి యెక్కడలేని అభిమానం ముంచుకొచ్చింది వాడిమీద.ఆవిడ గారు అల్లుడి దగ్గరికి వస్తూవస్తూ తనకి కొదుకులు యెవరూ లేకపోవడం వల్ల యిరవై యెకరాలపొలంకూడా తెచ్చికూతురు యింట్లోనే వుంటూంది. ఆ ఏదంగా నూరు రకంగా యింట్లో పెత్తనం ఆవిడదే అయింది. ఆవిడ మాటకి యెప్పుడూ అల్లుడు, అంటే రమణయ్య తండ్రి యెదురు చెప్పేవాడు కాడు. అందుకని వారి దారసాలనాడు ఆవిడ యిష్ట ప్రకారం కుర్రాడికి ఆవిడపేరే పెట్టాలని రమణయ్య అని నామకరణం చేశారు.

రమణయ్య తండ్రి అంత సనాతనుడు కాకపోవడం వల్ల, పేర్లలో అంత పట్టింపు లేక పోవడం వల్ల, అయిన తన తండ్రి పేరు వెంకటసుబ్రహ్మణ్య రమణమూర్తి కావడం వల్ల దానిలో రమణయ్యపేరు కూడా వుంతడం వల్ల, ఇన్ని కారణాలు వూహించి వాడికి రమణయ్య అని పేరు పెట్ట డానికి వొప్పుకున్నాడు.

దీనితో రవణమ్మగారి సంతోషానికి మేర లేక పోయింది. ఆమె అల్లుడి బొదార్యానికి పుర్రి తబ్బిబ్బై పోయి తనవరికి తెలవకుండా దానిన పాపు పీళ బంగారాన్ని నగలు చేయించి రమణయ్యని అలంకరించి మురిసి పోయింది.

అప్పటినుండి వొక విధంగా రమణయ్య అమ్మమ్మ చేతుల్లోనే పెరిగాడు. ఆవిడ యిప్పటికి చెప్పుకుని మురిసిపోతుంది రమణయ్య నోటనుండి మొట్టమొదటసారిగా వచ్చినమాట 'అమ్మమ్మ' అని, తర్వాత తాత అనిన్నీ అని.

అమ్మమ్మ రక్షలో అతి నాజూకుగా పెరిగాడు రమణయ్య, భోజనం చెయ్యడం దగ్గర నుండీ, అర్ధరాత్రి వంటరిగా లేవవలసినస్తే సాయం రావడం దగ్గరనుండి అమ్మమ్మదే భారం.

అమ్మమ్మ భోజనం కలిపి పెడితేనేగాని వాడికి తిన్నట్లుండదు. అరవా తిన్నా, అది అరగదు. ఆవిడే నీళ్ళు పోయాలి. వ్రక్కట లోపలుకువి కతలు చెప్పాలి. అప్పుడు నిద్ర పోవాలి.

వీటిలో యెవరితోనైనా పిల్లలతో కొట్లాట వస్తే- అసలు వచ్చేదేకాదు. వొకవేళ యెంత పిరికి వాడైనా కుర్రతనం కొబట్టి ప్రమాదవశాత్తు వస్తే వాళ్ళతో "వుండు నీవని మా అమ్మమ్మతో చెప్తా?" అనే వాడు. అమ్మమ్మ యేంచేస్తుందో! అక్కడైనా మానాన్నతో చెప్తా నుండు అనేవాడుగాడు. ఆ యితర పార్టీ వాళ్ళు అది విని పకపకా నవ్వేవారు. కోపంతో యింటికి వచ్చి అమ్మమ్మతో ఫిర్యాదు చేసేవాడు. ఆవిడ వాళ్ళని బిట్టిపోసి మనవణ్ణి బుజ్జగించి లోపలదాచిన యింత మిఠాయి పెడ్తేది. అది నట్టుకుని మళ్ళీ వీధిలోకి పరుగు పెడ్తే వాడు. ఇది వరకు దెబ్బలాడినవాళ్ళ దగ్గరనుండి వచ్చి చేరేవారు. వాళ్లల్లో యెవరు తన అమ్మమ్మ మంచిది అంటే వాళ్లకి యింతింత పెడ్తేవారు. వాళ్ల తిన్నంతసేపూ వాడి అమ్మమ్మని పొగడి తర్వాత వేణాకోళంచేసి పారిపోయేవారు. దాన్తో మూతి ముడుచుకొని యింటికొచ్చేవాడు.ఇంక ఆవిల్లలతో ఆడవద్దని అమ్మమ్మ సలహా యిచ్చేది.

ఇక చదువు. అమ్మమ్మప్రక్క యిక పదుకొని చదివి స్కూలుపైనలు పూర్తిచేశాడు. కాని కాలేజీలో చేరింతర్వాత సిగ్గుకలిగి అమ్మమ్మ వక్కవదలి వేరే మంచం వేసుకొనే వారు. ఇంకా అమ్మమ్మకు మనవడిమీద కావస్సం తీరక వాడికి దగ్గరగా యింకో మంచంవేసుకుకూర్చునేది ఆవిడ. తన చదువు. అందులోని విషయాలని ఆమెకి అప్పుడప్పుడు చెబుతూండేవాడు. అమ్మ మ్మ నవ్వినవడ లాడిస్తూ మనవడి పాండిత్యానికి మురికిపొట్లు పడుతూ ఆనందించేది.

అలాగే విద్యకూడా పూర్తిచేశాడు రమణయ్య. అప్పటికి చదువుమీద ఆసక్తి పోవడంతో చదువుకి స్వస్తిచెప్పి. అమ్మమ్మయిష్టం మీదే ఆమెకి నచ్చిన పిల్లనే పెళ్ళిచేసుకుని ఓయింటివాడయ్యాడు.

కాని అప్పటినుండి వచ్చివడింది చిక్కు. అప్పటిదాకా అమ్మమ్మకి, మనవడికి సుద్ధ యేవరూ లేదు. మరి స్పుడు గిరిజ వచ్చి పడింది. ఇంకా మనవల్లో పడలి వాణ్ణి గిరిజ చేతికి అప్పగించలేకపోతోంది.

పెళ్లాం గిరిజ కాపురానికి రావడంతో విశ్రాంతగా సాగిపోయే రమణయ్య జీవితంలో కల్లోలం లేచింది. గిరిజ కొత్తగా కాపురానికొచ్చిన రోజుల్లో సంసారసుఖం యెరగని రమణయ్య తనకి, అమ్మమ్మకి మధ్య నచ్చి పడిందే అని గిరిజనిచూచి ఏడుస్కుచేవాడు. కాని రెండు రోజులు గడవటంతో తనకి, పెళ్లానికి మధ్య యీ మనలివిముంత యెందుకు అనుకోవడం ఆరంభించాడు.

ఇంట్లో హొ విధంగా అందిద్యర్థం ఆరంభమయింది. తను పెంచి పెద్దచేసిన దిక్కాన స్నేహ లేకుండా విన్న గాక మొన్నవచ్చిన పూచి ఇక వెళ్ళవచ్చు అన్నాడు ఆవిడకు మరాయిదాని లొ తులుఅయిపోతున్నాడే మనవడు అని మనలావిది మంచు.

తను కట్టుకున్న మొగుడు, యిచ్చి యేళ్లనచ్చినా యింకా అమ్మమ్మ కొంగు పట్టుకు తిరిగడమేమిటా అలాంటప్పుడు తన్నెందుకు పెళ్లాడింది అని ఆవిడగారి దుర్గ.

పేళ్ళిద్దరి సుద్యపరి రమణయ్య చూస్తున్నది నరకం. ఎవ్వరికీ యెమీచెప్పలేదు. ఒక పైపున పెంచి పెద్దచేసిన అమ్మమ్మ, రెండో పైపున తన్ను లాలించి స్వర్గసుఖాలు తేలించే ప్రియురాలు. ఇంకెలా యిద్దరి మధ్య వేగడం

ప్రతి విషయానికి, ప్రతి చిన్న విషయానికి అమ్మమ్మకి గిరిజకి సుద్య కజ్జా ఆరంభమవుతుంది. రానురాను హొదరు అవునన్నది మరొకరు కాదనడమే జీవితలక్ష్యంగా పెటుకుని మాటాడుతున్నట్టు అనిపిస్తుంది వాళ్ళ చిలిపి కజ్జాలని చూస్తూంటే-

సాయంత్రం బజారు నుంచి వస్తూ వస్తూ ఒక అణా పువ్వులు కొనితెచ్చాడు పెళ్ళానికి ఏ రమణయ్య. అది చూసి మునలావిది కళ్ళు కుట్టాయి.

"ఒరేయి అబ్బాయి నువ్వు సంపాదించేది కానీ లేదు కదా! ఇలా పెళ్ళాం షోకులకి, స్నేలకి ఏలో నా సంటమీద వచ్చే పదిరూపాయ్ తగలబెడితే యెలా? అయినా మనం సంసారులమా యేమన్నానా?"అంది మనవణ్ణి దగ్గరికి పిలిచి.

రమణయ్య యేదో సమాధానం చెప్పబోతున్నాడు కాని యింతలోనే మనసుసలాయించుకొని లోపలనుంచి వచ్చింది గిరిజ.

"అవునండీ! మేం సంసారీలు గాము పువ్వులు పెట్టుకోటానికి"అంటూ ఆ పువ్వులు అవిడ ముందు పారబోసి విసవిసా గదిలోకి వెళ్ళిపోయింది.

తను తెచ్చిన ఒక్కటి అణా పువ్వులు ఇంత రభస చేస్తాయనుకోలేదు రమణయ్య. తిల్లబోయి వుండిపోయాడు.

"చూశావురా దాని పొగరు, నిన్నగాక మొన్న అడుగుపెట్టింది గడపలో. నా తిండి తింటూ నన్నే యెదిరించటమా. అయినా నే నన్న దేమంత పెద్దమాట చెప్పు, కొత్త పాదుపుగా వుండమన్నా దానికా యింత గొడవ" అంది మునలావిది సొట్టవడ్డ బుగ్గల్ని యింకా సొట్టలు చేస్తూ.

"పాదుపు పేరుచెప్పి యీ ఇంట్లో నన్తు కూడా వుంటారు" అంది లోపలనుండి గిరిజ గది గోడలతో.

అది తన్నే అనుకుని—

"చూశావా దాని కూతలు, దాన్ని వస్తు పెడుతున్నా? ముప్పొద్దులూ మూడు కంచాలు కాళిచేస్తూ" అంటూ లేచింది తారాబుప్పలా మునలావిది.

"అంత తిండిపోతులు మా యింట్లో ఎవరూ లేరు" అంది లోపలనుంచి గిరిజ.

"మరి వున్నవి మా యింట్లోనేంటే!" అంటూ సాగదీసింది అమ్మమ్మ.

ఇంకా వాతావరణం సహించలేకపోయాడు రమణయ్య ఎంతలేదన్నా రసూ ఒకమనిషే. తన వంకాన్ని హేళన చెయ్యడంతో కోపం తెచ్చుకొని.

"గిరిజా నువ్వు కాస్త నోరు మూసుకో!" అన్నాడు అధికారం చెలాయిస్తూ.

"అంత యిదివుంటే ఆ మాట నాతో చెప్పకపోతే ఆవిడికే చెప్పకూడదూ?" అంటూ సాగదీసింది గిరిజ.

"చూశావురా! యెంత మాటన్నదో! ఇంత దాన్ని చేసి" అంటూ మునలావిది లేచింది.

వాళ్ళని సముదాయించగల శక్తి రమణయ్యలో లేదు. అతని కెప్పుడూ వాళ్ళ చేత చెప్పించుకోవడమే కాని వొకరికి చెప్పే అలవాటు లేదు. సామర్థ్యం, అనుభవం అసలు లేదు.

ఇంట్లో పెత్తనం అమ్మమ్మది. విశ్రాంతికి తను సంపాదిస్తూన్నది వొక్క కాపీడేదు. బ్రతుకు తూన్నది అవిడ అన్తి మీద. తను వుద్యోగ ప్రయత్నం చేస్తున్నాడు పెళ్లాం వచ్చినప్పటినుండి అవిడ పోరు పడలేక.

తన తిండితింటూ తన్నే అంటున్నారని అమ్మమ్మ మాటిమాటికి అంటూంటే యెంత అభిమానమున్నా అమ్మమ్మమీద యెంత కాలం సహిందగలరు. వొక పైపున భార్య రోజూ పోరాడుతూనే వుంది. ఇలా యెంత కాలం వొకళ్ళ మెతుకులు తిని బ్రతుకుతాం అని.

ఇలా పరాయికొంపలో నే వుండలేక అని ఆవిడ రోజూ గొడవ చేస్తూనే వుంది. ఇది వరాయి కొంపెలా అవుతుంది అని గిరిజకి నచ్చచెప్పే శక్తిలేదు తనదగ్గర. అందుకని వుద్యోగాన్వేషణ ఆరంభించాడు.

వుద్యోగాలు చెట్టుకాయలు కాదు గడ్డబజారులో అమ్మడానికి. వదువుకునేటప్పుడు వుద్యోగం దానంతటదే వస్తుంది అనుకొనేవాడు. తీరా జీవితంలోకి అడుగుపెట్టాక తెలిసి వచ్చింది దానిలోనం యెన్ని మెట్లు యెక్కిదిగాలో, ఎక్కిదిగినా యెంత ప్రయోజనం వుంటుందో!

ఇవ్వాళ ఒక ఆఫీసుకి వెళ్లాడు. ఆ ఆఫీసరు కొంచెం చిత్రమైన మనిషి. రమణయ్యని చూడగానే,

"నువ్వేం పనిచెయ్యగలవు అబ్బాయి" అని ప్రశ్నించాడు.

సమాధానం చెప్పలేక పోయాడు రమణయ్య. తనేం చెయ్యగలడు అని మనసులో ప్రశ్నించుకున్నాడు. అది తలిస్తే యిన్ని సాక్షాలెందుకు అనిపించింది. తనేం చెయ్యగలడో తనకేం తెలుసు తను చెయ్యగలిగిన వాటి కన్నిటికి చిన్నప్పటినుండి అమ్మమ్మసాయం చేసి సలహాయిచ్చింది, ఆమె సలహా ప్రకారం తనునడయకొనేనాడు.

తెల్లబోయి అలా నుంచున్న రమణయ్యని చూచి ఇక వెళ్ళవచ్చు అన్నాడు ఆఫీసరు.

ఆఫీసుకి వెళ్లాడు. వారు చూడగానే "వీవు ఏంపని చెయ్యగలవు?" అని ప్రశ్నించాడు. అక్కడ రమణయ్య సుందరాన్ని కూడా కుర్రాళ్ళని తీసుకొని మరోబెంచీ దగ్గరికి వెళ్ళింది.

"మా అమ్మమ్మ నడిగి చెబుతానని వచ్చేశా వేమిటిరా?" అన్నాడు ముక్కు సుందరం.

అది చెంపపెట్టు పెట్టినట్లుంది రమణయ్యకి. ఏడిచేవాడే కాని చుట్టూ జనం వున్నారని తెలుసుకొని పైకి నవ్వగలిగేడు. రమణయ్య అ దో లా మొ గం పెట్టు క్కూర్చో టంతో ప్రసంగం మారుద్దామని.

"పార్కులకు వచ్చేవాడిని మీ ఆఫీసికూడా తీసుకురాలేక పోయావా" అన్నాడు సుందరం నవ్వుతూ.

అది పెక్కిరింతగానే కనిపించింది. తను దానికికూడా సమర్థుడు కానని సుందరం అనుకొంటున్నాడని అనుకొన్నాడు.

"ఆ! వుద్యోగంకోసం తిరుగుతున్నాను!" అన్నాడు రమణయ్య.

"పార్కులో కొదుకుతాయట్రా!" ఆశ్చర్యనవ్వుతూ సుందరం "కాదురా! ఈ పేర ఒక ఆఫీసుకి వెళ్లాను. వారు చూడగానే "వీవు ఏంపని చెయ్యగలవు?" అని ప్రశ్నించాడు. అక్కడ రమణయ్య సుందరాన్ని కూడా కుర్రాళ్ళని తీసుకొని మరోబెంచీ దగ్గరికి వెళ్ళింది.

"మా అమ్మమ్మ నడిగి చెబుతానని వచ్చేశా వేమిటిరా?" అన్నాడు ముక్కు సుందరం.

అది చెంపపెట్టు పెట్టినట్లుంది రమణయ్యకి. ఏడిచేవాడే కాని చుట్టూ జనం వున్నారని తెలుసుకొని పైకి నవ్వగలిగేడు. రమణయ్య అ దో లా మొ గం పెట్టు క్కూర్చో టంతో ప్రసంగం మారుద్దామని.

"పార్కులకు వచ్చేవాడిని మీ ఆఫీసికూడా తీసుకురాలేక పోయావా" అన్నాడు సుందరం నవ్వుతూ.

అది పెక్కిరింతగానే కనిపించింది. తను దానికికూడా సమర్థుడు కానని సుందరం అనుకొంటున్నాడని అనుకొన్నాడు.

సుందరం పెట్టాం విడ్డల్ని వెంటబెట్టుకొని పార్కుకు వచ్చ